క్లుప్తంగా

గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డైరీ సైన్స్ అధ్యాపక పోస్టును గెస్ట్ లెక్చరర్‌తో భర్తీ చేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి.శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డైరీసైన్స్, డైరీ టెక్నాలజీ, జువాలజీ సబ్జెక్టులో 55శాతం మార్కులు కలిగి ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 50 శాతం మార్కులు కలిగిన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు సైతం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

సభను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 12న నిర్వహించనున్న మైనార్టీ జర్నలిస్ట్ ఫెడరేషన్ మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంతియాజ్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ముస్లిం మైనార్టీ షాదీఖానాలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నబత్తిని మత్యాస్, అజీజ్, రషీద్, సుజావుద్దీన్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

జిమ్ సామగ్రి బహూకరణ

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలోని నేతాజీ యువజన సంఘానికి గ్రామ మాజీ సర్పంచ్ పబ్బు రాజుగౌడ్ జిమ్ సెట్ సామగ్రిని బహూకరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు దేప శ్యాం సుందర్, పబ్బు క్షీరాజ్‌సాయి, అనురాగ్‌గౌడ్, ప్రతినిధులు ముదిగొండ మహేష్, రాచర్ల ఈశ్వర్, మహేష్, రాజు, మహేష్, రాజు, దిలీప్‌చారి మధుసూదన్, వెంకటేష్, నరేష్, శివకృష్ణ పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



చెక్కు అందజేస్తున్న ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలో గల రేవనపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ బీపాషాకు మంజూరైన రూ.లక్ష ఎల్‌ఓసీని ఆదివారం ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రావుల లావణ్య శ్రీను, బీ ఆర్‌ఎస్ వార్డు అధ్యక్షుడు గోదాసు సీతయ్య, నాయకులు ఏనుగు యాదిరెడ్డి, నోముల ఉపేందర్‌రెడ్డి, గోదాసు జంగయ్య, పుల్లయ్య పాల్గొన్నారు.

మాల బస్తీ సమస్యలు పరిష్కరించాలని వినతి

భువనగిరి : మండలంలోని పగిడిపల్లి గ్రామంలోని మాల బస్తీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ కాలనీవాసులు ఆదివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. కాలనీలో ఎస్సీ కమ్యూనిటీ హాల్, డ్రైనేజీ నిర్మాణం, పోచమ్మ గుడికి మరమ్మతులు, బైపాస్ రోడ్డు వద్ద సిగ్నల్ పాయింట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. కాలనీలో సీసీ రోడ్లుతో పాటు వాటర్‌ఫిల్టర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో శ్రీనివాస్, ఉదయ్‌కుమార్, ఆంజనేయులు, భిక్షపతి, సంతోష్, అవినాష్, కిషన్, మల్లేష్, తరుణ్, యాదగిరి పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

భువనగిరి : వలిగొండ మండలంలోని మొగిలిపాకలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ రూ.లక్ష విరాళం, అదే గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి రూ.20 వేల విరాళాన్ని ఆదివారం అందజేశారు. అనంతరం ఇటీవల మృతి చెందిన మొగిలిపాక ఎల్లమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.10 వేల ఆర్థికసాయం, మండలంలోని లింగరాజుపెల్లిలో మృతిచెందిన చాట్ల మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు పలుసం సతీష్ గౌడ్, అశోక్ గౌడ్, బత్తిని నగేష్ గౌడ్, పబ్బు ఎల్లయ్య, రామ్ బాబు, గణేష్ పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలోని నేతాజీ యువజన సంఘం నూతన కమిటీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. అధ్యక్షుడిగా దేప శ్యాంసందర్‌తో పాటు కమిటీ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ మహేష్, ప్రతినిధులు రాచర్ల ఈశ్వర్, ఎండబెట్ల మహేష్, రాజు, ఎల్లంకి దిలీప్, కంచర్ల మధుసూదన్, కలగోని వెంకటేష్, ఈడ్దుల నరేష్, శివకృష్ణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమాజ నిర్దేశకులు

చౌటుప్పల్ : ఉపాధ్యాయులు సమాజ నిర్దేశకులని ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ కేవీబీ కృష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల అన్నారు. పట్టణ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్‌లో ఆదివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసేవ, క్రీడాసేవ, పాలనసేవ, వైజ్ఞానిక సేవ, సేవారత్న అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను భావిభారత పౌరులుగా తయారు చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా ప్రధానకార్యదర్శి గిరిధర్, ఉపాధ్యాయులు శివరాణి, శ్రీవాణి, మంజుల, స్వప్న, కొండమ్మ, సునీత, జ్యోతి, లవకుమారి, స్వరూప, అంజలి పాల్గొన్నారు.

వైభవంగా బోనాల మహోత్సవం



రామన్నపేట : వెల్లంకిలో బోనాల వేడుకల్లో పాల్గొన్న మహిళలు, గ్రామస్తులు

భువనగిరి : వలిగొండ మండల కేంద్రం తో పాటు పలు గ్రామాల్లో ఆదివారం బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు డప్పు చప్పుళ్లు, డోలు వాయిద్యాలతో బోనాలు ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంలో శ్రీమారెమ్మ తల్లి, వెల్లంకి గ్రామంలో శ్రీ ముత్యాలమ్మతల్లి బోనాల వేడుకలను ఆదివారం కనులపండువగా నిర్వహించారు. మహిళలు పసుపు కుంకుమలతో అలంకరించిన బోనాలను డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవార్లకు నైవేద్యంగా సమర్పించారు. వేడుకల్లో సర్పంచ్‌లు గోదాసు శిరీష, ఎడ్ల మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ గౌరిగె నర్సింహా నాయకులు నకిరేకంటి మొగులయ్య, జెల్ల వెంకటేశం, సాల్వేరు అశోక్, సాల్వేరు లింగం, కొమ్ము శేఖర్, లవనం ఉపేందర్, వనం భిక్షపతి, లగ్గోని యాదయ్య, కర్రె రమేష్, పోచబోయిన నర్సింహా వార్డుసభ్యులు జయలక్ష్మీ, నకిరేకంటి ఎల్లయ్య,పాశం సతీష్‌రెడ్డి, ఈసం ప్రభాకర్, ఎడ్ల క్రిష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, పర్నె మాధవరెడ్డి, కడారి మల్లేశం పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ గోళి ప్రణీతాపింగళ్‌రెడ్డి, సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మీశ్రీనివాస్, రైతు సమితి మండల కోఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పంజాల రామాంజనేయులుగౌడ్, ఎంపీటీసీలు నరేందర్ రెడ్డి, భార్గవ్, మండల కోఆప్షన్ సభ్యుడు అక్బర్, ఉప సర్పంచ్ దస్తగిరి తదితరులు గ్రామ దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో రజక సహకార సంఘం ఆధ్వర్యంలో తుమ్మలగడ్డ ముత్యాలమ్మదేవి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. డప్పువాయిద్యాలతో మహిళలు నెత్తిన బోనాలను ఎత్తుకుని వెళ్లి అమ్మవారికి బోనాన్ని నైవేద్యంగా సమర్పించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, మున్సిపల్‌వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్ పెద్దల చక్రపాణి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రజక సహకార సంఘం అధ్యక్షుడు ఇబ్రహీంపట్నం రమేశ్, చేరాల లింగయ్య, ఇబ్రహీంపట్నం అంజయ్య, చేరాల నర్సింహ, గోరుకంటి నర్సింహ, మల్లయ్య, మల్లేశ్, లక్ష్మయ్య, సత్యనారాయణ, పెంటయ్య, లింగస్వామి, ఉత్సవకమిటీ అధ్యక్షుడు రామచర్ల ప్రభాకర్, భీమరాజు, శేఖర్, సైదుగాని, స్వామిరాజు, ప్రకాష్, ఏకాంత్, పాండు, మునిరాజ్, అంజయ్య, చిన్న మల్లేశ్, వెంకటేశ్, బుగ్గస్వామి పాల్గొన్నారు.



బొమ్మలరామారం : మర్యాలలో బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న మహిళలు



వలిగొండలో బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు



బీబీనగర్ : పూజలు చేస్తున్న నాయకులు



భూదాన్‌పోచంపల్లి : పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీశ్రీనివాస్

ఆలేరురూరల్ : మండలంలోని పలు గ్రామాల్లో బోనాల మహోత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. డప్పుచప్పులతో శివసత్తుల విన్యాసాలతో స్థానిక బొడ్రాయి నుంచి బోనాలతో ఊరేగింపుగా నల్లపోచమ్మ తల్లి దేవాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పుట్ట మల్లేషం, గ్రామాల సర్పంచ్‌లు ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, ఏసీ రెడ్డి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల, తూంకుంట, తిమ్మాపూర్ గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు చప్పుళ్లతో గ్రామ దేవతలను ఊరేగింపుగా తీసుకువచ్చి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కుర్మిండ్ల దామోదర్‌గౌడ్,పల్లె ఇందిర బాల్ నర్సయ్య, చెక్కరి లక్ష్మి, ఎంపీటీసీలు కుర్మిండ్ల ఈశ్వర్ గౌడ్, నర్సింహులు, శ్రీహరి నాయక్, సింగిల్ విండో మాజీ చైర్మన్ మోకు మధుసూదన్ రెడ్డి మన్నె శ్రీధర్, ప్యారారం రాములు పాల్గొన్నారు.

10న బోనాల మహోత్సవం

చౌటుప్పల్ : ఈ నెల 10న బోనాల ముత్యాలమ్మ బోనాల మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ అధ్యక్షుడు సందగళ్ల సతీష్‌గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

గుండాల : రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు పనిచేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టారు. ఆదివారం ఉదయం రైతులతో మాట్లాడుతూ రైతుల రుణమాఫీ జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, ఎంపీటీసీ కొర్న నరేష్, మండల యూత్ అధ్యక్షులు పొన్నగాని నారాయణ, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, డైరెక్టర్ అంజయ్య, మాజీ ఎంపీపీ ద్యాప కృష్ణారెడ్డి, చిందం ప్రకాష్, అనిల్, రామచంద్రయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలంతా బీఆర్‌ఎస్‌కు అండగా నిలవాలి



పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట: ప్రజలంతా బీఆర్‌ఎస్‌కు అండగా నిలవాలని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. రాజాపేట మండలం బేగంపేటకు చెందిన దేవనపల్లి మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో సింగిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి, బిచ్చల వంశీ, నాగారం అనిల్‌తో పాటు సుమారు 100 మంది వివిధ పార్టీల నాయకులు ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ ఆలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత హ్యాట్రిక్ గెలుపు కోసం ప్రతిఒక్కరూ కలిసి కట్టుగా పని చేయాలన్నారు. సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెదుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మోత్కుపల్లి ప్రవీణ్, యూత్ మండల అధ్యక్షుడు పల్లె ప్రవీణ్‌గౌడ్, వెంకట రాంరెడ్డి, బాలరాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి

రాజాపేట : ఆలేరు ఎమ్మెల్యేగా మూడోసారి గెలవాలని కోరుతూ బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి నాగారం ప్రశాంత్ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్‌పోస్టర్‌ను ఆదివారం ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, మదర్‌డెయిరీ డైరెక్టర్లు చింతలపురి వెంకట్‌రాంరెడ్డి, గొల్లపల్లి రాంరెడ్డి, బీఆర్‌ఎస్ యూత్ విభాగం అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్, సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి, నాయకులు తోట భరత్‌కుమార్, సుమన్, మస్తాన్, నవీన్, ఉప్పలయ్య, ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని రహదారి బంగ్లాలో మున్నూరు కాపు జర్నలిస్టుల ద్వితీయ ప్లీనరీ సమావేశానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 6న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మున్నూరుకాపు జర్నలిస్టు సభకు పెద్దఎత్తున్న తరలివెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఆవుల సురేందర్, కందుల శ్రీనివాస్, పాశం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అమృత వాటిక నిర్మాణానికి మట్టి సేకరణ



వలిగొండలో మట్టి సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న గూడూరు నారాయణ రెడ్డి



మోత్కూరు : మట్టిని సేకరిస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : ఢిల్లీలో నిర్మించ తలపెట్టిన అమృత వాటిక నిర్మాణానికి మట్టి సేకరణ చేపడుతున్నామని బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం వలిగొండ మండలంలోని గురునాథ్‌పల్లి వేములకొండ, ముద్దాపురం గ్రామాల్లో పార్టీ జెండాలు ఆవిష్కరించారు. అనంతరం నా దేశం– నా మట్టి కార్యక్రమంలో భాగంగా మట్టి సేకరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలని ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను విస్మరించారన్నారు. అనంతరం వెంకటాపురం గ్రామానికి చెందిన సీనియర్ బీఆర్‌ఎస్ నాయకుడు కొత్త రామచంద్రమ్ తో పాటు పలువురు యువకులు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి, పాలు నాగయ్య, జక్కా నర్సిరెడ్డి , శ్రీను, రాములు,రమేష్, మత్స్యగిరి, సురేష్, శివకుమార్, మధు, సత్తయ్య, అంజయ్య, మల్లేష్, శ్రీకాంత్, ఉమేష్ పాల్గొన్నారు.

మోత్కూరు : ఢిల్లీలో అమర వీరుల స్మారక స్థూపం నిర్మాణం కోసం చేపట్టిన నా దేశం – నా మట్టి కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం ప్రాంగణం నుంచి ఆదివారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, మోత్కూరు బీజేపీ మున్సిపల్ శాఖ అధ్యక్షులు బయ్యని రాజు, జక్కా మోహన్‌రెడ్డి, మజ్జిగ మధుసూదన్‌రెడ్డి, సజ్జనం మనోహర్, ఎడ్ల రాము, మురారిశెట్టి అనిల్, మల్లెబోయిన మల్లేష్, పసునూరు సత్తిరెడ్డి, బిరుదు శ్రీను పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



భూదాన్‌పోచంపల్లి : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1996–97 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరినొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులకు శాలువా కప్పి మెమెంటో అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మెట్టు చంద్రశేఖర్, జెల్ల శ్రీకాంత్, ఐతరాజు రమేష్, సోమ శ్రీనివాస్, దోసపాటి బాలరాజు, సత్యనారాయణ పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కోమటి మత్స్యగిరికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పురస్కారం



పురస్కారం అందుకుంటున్న కోమటి మత్స్యగిరి

మోత్కూరు : నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎస్‌వీఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో పుడమి సాహితీ వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో పుడమి సాహితి వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిలుముల బాల్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో మోత్కూరుకు చెందిన తెలుగు పండితుడు (లిటిల్ ఫ్లవర్ హైస్కూల్) కోమటి మత్స్యగిరికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్మారక పురస్కారాన్ని అందుకున్నారు. తెలుగు పండితులుగా, ఛత్రపతి కలం పేరుతో వివిధ రచనలు చేస్తూ తెలుగు భాషా అభివృద్ధికి పలు సాహితీ కార్యక్రమాలు నిర్వహిస్తుండటం పట్ల పుడమి సాహితి వేదిక సర్వేపల్లి రాధాకృష్ణన్ స్మారక పురస్కారం 2023కు ఎంపిక చేసినట్లు తెలిపారు. పురస్కారాన్ని శ్రీనాథుడి వంశీయులు కాపూరి శ్రీనివాస్ శర్మ, భక్త రామదాసు 10వ తరం వారసుడు కంచర్ల శ్రీనివాసరావు, గిడుగు రామమూర్తి 4వ తరం వారసుడు గిడుగు వెంకటేశ్వర్లు శర్మ, మొల్ల 14వ తరం వారసుడు మున్నెల్లి శివ శంకరయ్య చేతుల మీదుగా మెమెంటో, ప్రశంసా పత్రం, శాలువాతో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్మారక పురస్కారాన్ని కోమటి మత్స్యగిరి అందుకున్నారు. పురస్కారం అందుకున్న మత్స్యగిరిని పలువురు అభినందించారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం



మోత్కూరు : రాగిబావిలో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు



తుర్కపల్లి: ముల్కలపల్లిలో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

మోత్కూరు : ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కల్లూరి మల్లేషం అన్నారు. మండలంలోని రాగిబావి గ్రామంలో ఆదివారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, ఎన్నమ్ వెంకట్‌రెడ్డి, రాములమ్మ, శోభ, విజయ, అలివేలు, రాములు పాల్గొన్నారు.

ధరలను నియంత్రించాలి

గుండాల : పెరుగుతున్న పెట్రోల్, డీజిల్, నిత్యావసర ధరలను నియంత్రించాలని సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని నూనెగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలో స్థానిక ఎమ్మెల్యే జోక్యం లేకుండా గ్రామ సభలతో లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. కార్యక్రమంలో యాదయ్య, పుల్లయ్య, ఎల్లయ్య, శోభ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వాలు

తుర్కపల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని సీపీఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు మాధాపూర్, ముల్కలపల్లి, కొండాపూర్ గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు కొక్కొండ లింగయ్య, తూటి వెంకటేశం, రాజు, నాగులు, పెంటయ్య, నాగరాజు, నరేశ్, లక్ష్మి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

భూదాన్‌పోచంపల్లి : కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కోట రాంచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో గూడురు అంజిరెడ్డి, మధు, అందెల శ్రీను, బుచ్చిరెడ్డి, అశోక్, భిక్షపతి, గంగారెడ్డి, నర్సింహ, నర్సిరెడ్డి, యాదయ్య, భిక్షపతి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే పర్యటనను అడ్డుకుంటాం'

మోత్కూరు : ఎమ్మెల్యే గాదరి కిశోర్ గత రెండు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయ్యారని, మళ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేయడానికి డ్రామా ఆడుతున్నాడని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పర్రెపాటి యుగేందర్ విమర్శించారు. మోత్కూరు మండలంలో ఎమ్మెల్యే పర్యటనను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అడ్డుకుంటామన్నారు. ఆదివారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. మోత్కూరు మండలానికి డిగ్రీ కళాశాల, బస్సు డిపో, అంబేద్కర్ భవనం ఏర్పాటు చేస్తానని ఇచ్చిన వాగ్దానాలు నేటికీ నెరవేరలేదని, బునాదిగాని కాల్వ పనులు మధ్యలోనే నిలిచిపోయాయన్నారు. మోత్కూరు మినీ ట్యాంక్ బండ్, డివైడర్ల నిర్మాణం నాసిరంగా చేయడంతో స్వల్పకాలానికే పగుళ్లు ఏర్పడిందన్నారు. హామీలు అమలు చేయాలని దీక్ష చేపడతామని తెలిపారు.

ఏడు శాతం లేని వాళ్ల చేతిలో ఏడు పార్టీలా!

భువనగిరి టౌన్ : రాష్ట్రంలో ఏడు శాతం జనాభా కూడా లేని అగ్రకులాలు ఏడు రాజకీయ పార్టీలకు నాయకత్వం వహిస్తున్నాయని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్ మహారాజ్ అన్నారు. ఆదివారం భువనగిరిలోని రిటైర్డ్ ఉద్యోగుల భవన్‌లో వివిధ సంఘాల నేతలతో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాయకత్వ స్థానం నుంచి అగ్రకులాలు వైదొలిగి జనాభాలో 93శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై భువనగిరిలో ఈనెల 5వ తేదీన పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అనంతరం జెడ్పీటీసీ బీరు మల్లయ్య, టీపీసీసీ కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, కుమ్మరి సంఘం వృత్తి విభాగం జిల్లా అధ్యక్షుడు కృష్ణ, నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, నరాల వెంకటస్వామి యాదవ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు నర్సింగ్, గాలయ్య, సంజీవ, శివ, సురేష్, మహేష్, సాయి, వెంకటేష్, శ్రీకాంత్, జంగయ్య, శ్రీకాంత్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హత గల ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి



రామన్నపేట : ఓటరు లిస్టును పరిశీలిస్తున్న నల్లగొండ అడిషనల్ కలెక్టర్

రామన్నపేట : అర్హత గలప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని నల్లగొండ అడిషనల్ కలెక్టర్ పాటిల్ హేమంత్‌కేశవ్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని 34,35,36,39 పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఓటరు జాబితాను పరిశీలించారు. ఫారం 6,7,8 ప్రారం ఓటు నమోదు, మార్పులు, చేర్పులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయనవెంట తహసీల్దార్ లాల్‌బహదూర్, ఆర్‌ఐ రాజేశ్వర్, బీఎల్‌ఓలు జానకి, రేణుక తదితరులు ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి : అర్హులైన వారు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ వీరాభాయి అన్నారు. ఆదివారం మండల వ్యాప్తంగా చేపట్టిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటరు ముసాయిదా జాబితాలో పేర్లను సరిచూసుకోవాలన్నారు. ఏదైనా తప్పులున్నా, కొత్త ఓటరు కోసం ఈ నెల 19వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సైదిరెడ్డి, ఎంఆర్‌ఐ వెంకట్‌రెడ్డి, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

తుర్కపల్లి: మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిక వారికి వారు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శంకర్‌నాయక్, మండల ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్, రమేశ్, భిక్షపతి, వెంకటేశ్‌యాదవ్, హేమరాజు, పరుశురాం, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

5న సింహగర్జన సన్నాహక సమావేశం

భువనగిరిటౌన్ : ఈ నెల 5న మంగళవారం భువనగిరిలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీల సింహగర్జన సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింహాస్వామి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ హాజరవుతున్నట్లు పెద్దఎత్తున బీసీ కుల సంఘాల నాయకులు హాజ రు కావాలన్నారు.

మోతె వెంకట్ రాంరెడ్డికి నివాళి

మోత్కూరు : మోతె వెంకట్ రాంరెడ్డి మృతి సీపీఎం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కల్లూరి మల్లేషం, జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి అన్నారు. ఆదివారం వెంకట్ రాంరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం పాటిమట్ల గ్రామ శాఖ సీపీఎం తరపున రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యుడు రాచకొండ కనకయ్య, కురుమేటి యాదయ్య, దడిపల్లి ప్రభాకర్, రాచకొండ సుధాకర్, బండి రవి, అనిల్, దొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామంలో విద్యుదాఘాతంతో ఆవు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పాలడుగు గ్రామానికి చెందిన రైతు బొంత అశోక్ తన వ్యవసాయ క్షేత్రంలోని చెలకలో మేత మేపుతుండగా సమీపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు ఉన్న జంప్ వైర్లు తగిలి పాడి ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. ప్రభుత్వం తను ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.